
06

## శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

హన్మకొండ హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవాలయం హనుమకొండ నుండి కరీంనగర్ కు వెళ్లే జాతీయ రహదారి (202)లో ఉంది. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చుట కోసమే ఇక్కడ వెలిసినట్లు ప్రజలు చెప్పకుంటారు. నిత్యం భక్తుల రద్దీతో ఉండే చిన్న తిరుపతిగా ప్రచారంలో ఉంది. పూర్వ కాలంలో రాణి రుద్రమ దేవి రహస్యంగా వచ్చి దర్శించు కొని వేళ్లేదని కథ కూడా ప్రచారంలో ఉంది.


# మహా పత్రిక



3-3-2026

వరంగల్






# పశ్చిమ అభివృద్ధే లక్ష్యంగా ప్రణాళికలు

## రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో నిట్ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48 వ డివిజన్ లో రూ.50 లక్షల తో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

06 హన్మకొండ మహా


06

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి గిరి ప్రదక్షణ

శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ గోవిందాద్రి సేవాదళ్ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది స్వామి వారు శేష వాహనం పై నగర పురవీధుల గుండా విహరిస్తూ భక్తులకు అనుగ్రహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ , తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనువుల రత్నాకర్ శర్మ పాల్గొని అనుగ్రహ సంభాషణ చేసారు.


06

## 28వ డివిజన్‌లో సాంప్రదాయ పద్ధతిలో కామ దహనం

హోలీ పండుగను పురస్కరించుకుని మొదటగా కామున్ని కాలుస్తామని కామ దహనం అనంతరం హోలీ ఆడు కుంటామని నేడు గ్రహణం ఉన్నందువల్ల హోలీని మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆడు కోవాలని లేని పక్షాన బుధవారం హోలీ పండుగను జరుపుకోవాలని కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తెలిపారు.



## సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

సంప్రదాయ పద్ధతుల్లో హోలీని జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంత వంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

02

మహా పత్రిక
ANN తెలుగు

# హనుమకొండ ప్రజావాణికి డబల్ సెంచరీ దాటిన అర్జీలు

- ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టండి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్





**హనుమకొండ మహా:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కి 222 వివిధ సమస్యల పై అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇదే మొట్టమొదటి ప్రజావాణి కార్యక్రమం కావడం విశేషం సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా మండలాల తహసీల్దారులతో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని అర్జీలను అందజేస్తూ కలెక్టర్ అదనపు కలెక్టర్లకు విన్నవించారు. ప్రజలు అందించిన అర్జీలను కలెక్టర్ స్వీకరించి అక్కడే ఉన్న సంబంధిత అధికారులను వాటి పరిష్కారానికి చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను జిల్లాలోని పలువురు తహసీల్దార్లను పరిష్కరించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో గృహ నిర్మాణ, రెవెన్యూ, పౌరసరఫరాలు, విద్యా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, ఆర్ అండ్ బి, మెప్మా, తదితర శాఖలకు సంబంధించి ప్రజలు 222 అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, జడ్పీ సీఈవో శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**హన్మకొండ మహా:** సంప్రదాయ పద్ధతుల్లో హోలీని జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంత వంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడప వద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్లాల్సి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు,వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.




# పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**హన్మకొండ మహా:** పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు. ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ద చూపాలని పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బును భవిష్యత్తు అవసరాలకు భద్ర పర్చుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ



**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ భవనం (ఐడీఓసీ-కలెక్టరేట్) లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్ లోని కలెక్టరేట్ కార్యాలయ వివిధ విభాగాలు, మొదటి అంతస్తులోని ముఖ్య ప్రణాళిక శాఖ, భూసర్వే మరియు కొలతల శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ, ఖజానా శాఖ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా పరిశ్రమల కేంద్రం, పౌర సరఫరాల శాఖ, ఈ-డిస్ట్రిక్ట్ విభాగం, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పరిపాలన విభాగ తదితర కార్యాలయాలను సందర్శించి అక్కడి అధికారులు, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. కార్యాలయాలలో ప్రజలకు అందిస్తున్న సేవలు, పెండింగ్ ఫైళ్లు, సేవల అమలులో పారదర్శకత, సమయ పాలన వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. కార్యాలయాల్లో శుభ్రత, రికార్డుల నిర్వహణ, హాజరు నమోదు పట్ల క్రమశిక్షణ పాటించాలని ఆదేశించారు.

# 28 వ డివిజన్‌లో సాంప్రదాయ పద్ధతిలో కామ దహనం

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్

**మహా వరంగల్ బ్యూరో:** హోలీ పండుగను పురస్కరించుకుని మొదటగా కామున్ని కాలుస్తామని కామ దహనం అనంతరం హోలీ ఆడు కుంటామని నేడు గ్రహణం ఉన్నందువల్ల హోలీని మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆడు కోవాలని లేని పక్షాన బుధవారం హోలీ పండుగను జరుపుకోవాలని కార్పొరేటర్ గందె కల్పన నవీన్ తెలిపారు. అదేవిధంగా డివిజన్ పరిధిలోని పిన్నవారి స్ట్రీట్ సోమవారం గందె కల్పన నవీన్ దంపతులు స్థానికులతో కలిసి కామ దహనం చేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగను జరుపుకోవాలి

## మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్

**తొర్రూరు మహా:** సురక్షితంగా, సాంప్రదాయబద్ధంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ ఓ ప్రకటనలో తెలిపారు. హోళీ పండుగను ఆనందోత్సాహాలతో పాటు బాధ్యతతో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. పండుగ వేళ సహజసిద్ధమైన, పర్యావరణ హిత రంగులను మాత్రమే వినియోగించాలని, రసాయనాలతో కూడిన హానికర రంగులను పూర్తిగా నివారించాలని సూచించారు. ఇతరుల అభిమతానికి విరుద్ధంగా బలవంతంగా రంగులు చల్లడం, నీటి బెలూన్లు విసరడం వంటి చర్యలు చేయరాదని స్పష్టం చేశారు. ప్రార్థనా స్థలాలు, ఆసుపత్రులు, ప్రధాన రహదారులు మరియు ప్రజా ప్రదేశాలలో ఎటువంటి అసౌకర్యం కలిగించకూడదని తెలిపారు. హోలీ పండుగ చందా పేరుతో రహదారులపై బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకోబడతాయని తెలిపారు. పండుగ రోజు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచిస్తూ, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత అతివేగంగా వాహనాలు నడపకుండా జాగ్రత్తగా ఉండాలని, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నీటి ప్రాంతాల వద్ద జాగ్రత్తలు ఈత రాని వారు చెరువులు, కుంటలు, కాలువల వద్దకు వెళ్లరాదని, తల్లిదండ్రులు చిన్నపిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా ప్రజలందరూ శాంతి, సౌహార్ద్ర వాతావరణంలో, పరస్పర గౌరవంతో హోళీ పండుగను సురక్షితంగా జరుపుకొని



పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ కోరారు.

# హోలీని సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

## మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** హోలీ పండుగను ప్రశాంతమైన వాతావరణం, సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలని మట్టేవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా హోలీ సందర్భంగా మట్టెవాడ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసామని హోలీ పండుగ సందర్భంగా మట్వాడ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ ప్రజలకు పోలీసు సిబ్బందికి, హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగతో పాటు రంజాన్ మాసం కూడా కొనసాగుతున్నందున మత సామరస్యాన్ని కాపాడుతూ పరస్పరం గౌరవంతో పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అతివేగం, రష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలను పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రధాన చౌరస్తాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడంతో పాటు ముఖ్య ప్రదేశాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి నిరంతర పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై లేదా బహిరంగ ప్రదేశాల్లో బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లకూడదని స్పష్టం చేశారు.బైకులు, కార్లలో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు భంగం కలిగించవద్దని హెచ్చరించారు. హోలీ అనంతరం చెరువులు, కుంటలు, లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు చేసే సమయంలో యువత తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను గమనిస్తూ వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. మట్వాడ ప్రాంత ప్రజలందరూ శాంతియుతంగా, భద్రంగా హోలీ పండుగను జరుపుకుని పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్స్పెక్టర్ ఎన్. కరుణాకర్ రావు కోరారు.

# వెంకట్రామ్ రెడ్డికి 'సంఘటన్ సృజన్ అభియాన్' శిక్షణా సర్టిఫికేట్ అందజేత

**హన్మకొండ మహా:** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే లక్ష్యంతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల పది రోజులు (ఫిబ్రవరి 21-మార్చి 2) శిక్షణా శిబిరం ముగిసింది. ఈ శిక్షణను



విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మరియు ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సోమవారం 'సంఘటన్ సృజన్ అభియాన్' సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ మరియు టీపీసీసీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ హనుమకొండ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు, సంఘటన్ సృజన్ ప్రోగ్రాం చైర్మన్ సచిన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి, టీపీసీసీ ముఖ్య నాయకులు మరియు ఇతర జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# తెలంగాణ 8వ కరాటే పోటీలలో శ్రీ నలంద విద్యార్థుల విజయం




**తొర్రూరు మహా:** తొర్రూరు పట్టణంలోని శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు మేడారంలో ఆదివారం నిర్వహించిన 8వ తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే పోటీల్లో ఆరుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటారనీ పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను వెల్లడిస్తూ అండర్-10 బాలుర విభాగంలో ఎం అన్విత్ బ్లాక్ బెల్ట్, కటా విభాగంలో గోల్డ్ మెడల్ ను, బాలికల విభాగంలో అండర్ 13 ఎం లాస్యశ్రీ పర్పుల్ బెల్ట్ విభాగంలో కటా గోల్డ్ మెడల్ ను, అండర్ -9 ఆరెంజ్ బెల్ట్ విభాగంలో కటా కె అశ్విన్ సిల్వర్ మెడల్ ను, అండర్-10 ఆరెంజ్ బెల్ట్ విభాగంలో బి యోజిత్ కటా గోల్డ్ మెడల్ ను, అండర్ 12 కటా విభాగంలో కే.అగస్త్య స్వరుణ్ సిల్వర్ మెడల్, అండర్ 12 బాలుర విభాగంలో ఎల్లో బెల్ట్ విభాగంలో ఎస్ విరాట్ సిల్వర్ మెడల్ ను సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం పద్మాకర్, జెడిఎసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ డి.యాకన్న, సి ఇంచార్జ్ శ్రీనివాస్, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, కరాటే కోచ్ ఆర్ రాజకుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన చైర్మన్ ను కలిసిన మున్సిపల్ కార్మికులు



**తొర్రూరు మహా:** తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని కార్మికుల ఎదు ర్కొంటున్న వివిధ సమస్యల ను టియుసిఐ ఆధ్వర్యంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తునం శ్రావణ్ కుమార్ కు తెలిపారు. సోమవారం యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి కార్మికులకు అందాల్సిన సబ్బులు, కొబ్బరినూనె ఇతర సామాన్లు వెంటనే అందించాల ని కోరారు. అవి సకాలంలో అందగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. పిఎఫ్,ఈఎస్ఐ లకు ప్రభుత్వ వాటాలు, చెల్లించాలని, ఇఎస్ఐ కార్డుల జారిని వేగవంతం చేయాలని కోరారు. కార్మికులకు పని భారం తగ్గించడానికి అదనపు సిబ్బందిని నియమించాలని కోరారు. సమస్యలన్నింటినీ వీలైనంత తొందరలో పరిష్కరిస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంకా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్వపల్లి వెంకన్న జిల్లా అధ్యక్షులు వేల్పుల మహేందర్ తొర్రూర్ కమిటీ అధ్యక్షులు మంగళపెల్లి రామస్వామి నాయకులు మాచర్ల మురళి, మంగళపల్లి నరసింహ, వెంకన్న,బిగ్గపతి,శేఖర్ లక్ష్మీ వెంకటమ్మ తెలేంద్ర నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్న వితరణ

## దాతలుగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్

**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో తేదీ 24-2-2026 నుండి 1-3-2026 వరకు జరిగిన బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించామని శ్రీ వారి ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గందె గోవింద రాజులు తెలుపుతూ ధాతగా 28 వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కార్యదర్శి జి సత్యనారాయణ రావు




కోశాధికారి రవ్వ కృష్ణ మూర్తి సభ్యులు గందె నవీన్ ,అశోక్,నూక సందీప్, పాలరపు కృష మూర్తి, రేపాల సురేష్, జూలూరి పెద్ద పున్నారావు, జూలూరి కిరణ్, బెలిదే వెంకటేశ్వర్లు, అకినేపల్లి మల్లికార్జున్, ఉప్పల మల్లికార్జున్, ఆలయం లోని మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## దాసాంజనేయ స్వామి

ఈ క్షేత్రంలో ఉన్న మరొక గుడి ఆంజనేయ స్వామి ఇక్కడ ఆంజనేయ స్వామి దాస ఆంజనేయుడి గా పూజలు అందుకుంటున్నాడు. ఇక్కడ ప్రతి సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలలో వందలాది మంది హనుమాన్ మాలలు ధరించడం ఇక్కడే ఉండి నలబై ఒక్క రోజుల పాటు నిష్టతో స్వామిని పూజించి ఎంతో పుణ్యఫలం పొందుతున్నారు. ప్రతీ శనివారం, మంగళవారం ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించబడుతున్నవి. హోమాది కాలతో పాటు అనేక రకాల పూజలు ఇక్కడ నిర్వహించబడుతున్నాయి.






**హన్మకొండ మహా:** హన్మకొండ హసన్ పర్తి మండల కేంద్రంలోని శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవాలయం హనుమకొండ నుండి కరీంనగర్ కు వెళ్లే జాతీయ రహదారి (202)లో ఉంది. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చుట కోసమే ఇక్కడ వెలిసినట్లు ప్రజలు చెప్పుకుంటారు. నిత్యం భక్తుల రద్దీతో ఉండే చిన్న తిరుపతిగా ప్రచారంలో ఉంది. పూర్వ కాలంలో రాణి రుద్రమ దేవి రహస్యంగా వచ్చి దర్శించు కొని వెళ్లేదని కథ కూడా ప్రచారంలో ఉంది. కాకతీయుల కాలంలో.. పంచ లింగ క్షేత్రాలలో ఒకటిగా ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి పుణ్య క్షేత్రము కాకతీయుల కాలంలో పంచలింగాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందినట్లుగా ఒక కథ ప్రచారంలో ఉంది. ఈ కథకు సాక్షిగా ఎర్రగట్టు గుట్ట వద్ద ఒక సోరికలో లింగం దర్శనమివ్వడం దానికి నిదర్శనం. అదేవిధంగా రెండవ లింగం మునిపల్లి వద్ద గల బోడ గట్టు గుట్ట పై ఉంది. అక్కడే వేడి నీటి గుండాలు, పక్కనే సిద్ధుల గుట్టలు కలిగి ఉండడం విశేషం. ఇక్కడ శివరాత్రి రోజున వేల మంది భక్తులతో ఒకప్పుడు జాతర జరిగిందని మునిపల్లి గ్రామస్తులు చెపుతున్నారు. మూడవది హసన్ పర్తి గ్రామంలో ఊరి మధ్యలో గల కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, నాల్గవది ఊరికి ఈశాన్యంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, ఐదవది పెంబర్తిలో గల సంగమేశ్వర దేవాలయం. దీని ఆనవాళ్లు పెంబర్తిలోని స్థానిక గ్రామ పంచాయతీ చుట్టు ప్రక్కల కనబడతాయి. ఇవి ఐదు ఉన్నటువంటి ప్రాంతాన్ని కలిపి పంచలింగ క్షేత్రము అని కాకతీయుల కాలంలో పిలువబడ్డట్టుగా కథ ప్రచారంలో ఉంది. ఇది మొత్తం ఒకే మేఘ ఫలకగా ఉండటం మరో విశేష. ఈ ప్రాంతంలో పడ్డ వర్షం తొమ్మిది గొలుసు కట్టు చెరువులలో చేరి చివరకు పెంబర్తి వైపు కాలువగా పయనిస్తోంది. దీనిని ఇప్పటికి వర్షా కాలములో మనం చూడవచ్చు.

### శ్రీ ఎర్రగట్టు వేంకటేశ్వర స్వామి స్థల పురాణం

పద్మావతి అమ్మవారిని వెతుక్కుంటూ వచ్చిన స్వామి వారు మొదట జయగిరి గుట్ట పై త్రాసులో వెలసి ఆ ప్రదేశం నచ్చక, తరువాత హసన్ పర్తి లోని నల్లగట్టు గుట్ట పై పాదం మోపి ఎర్రగట్టు గుట్ట పై సొరికలో వెలిశాడు. గుట్ట కింద స్వామి వారి ఉప ఆయాలయం కలదు. అందులో శ్రీ గోవిందరాజ స్వామిగా వెలిశారు.

కాకతీయుల కాలంలో గుట్ట పై శివాలయం నిర్మించారు. ఈ ఆలయాన్ని ఔరంగజేబు కూల్చివేశాడని శివ భక్తులు లింగాన్ని గుహలో దాచారని చరిత్ర చెబుతోంది. ఇప్పటికి గుట్ట కింద బండ రాళ్ళ మద్యన గుహలో పెద్ద శివలింగం భక్తుల పూజలు అందుకుంటున్నది. ఈ శివ లింగానికి ప్రతి సోమవారం రాణి రుద్రమదేవి అభిషేకం చేసేవారని, ఈ ఆలయం 8వ శతాబ్దంలో నిర్మిచబడింది.

## మహిమాన్వితుడు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామీ

ఎర్రగట్టు జాతర ఉత్సవాలు మంగళవారం హోళీ పర్వదినం నుంచి ప్రారంభంకానున్నాయి. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తుల తాకిడి రోజు రోజుకు పెరుగుతోంది. కోరిన వారికి కొంగు బంగారంగా, వరముల నిచ్చే స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. సుమారు మూడు వేల సంవత్సరాల క్రితం నుంచే ప్రతి యేట శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ఎంతో వైభవంగా జరుగుతూ వస్తున్నట్లు, కాకతీయులకు ఈ క్షేత్రము ఎంతో వైభవంగా విలసిల్లినట్లుగా చారిత్రక ఆధారాలను బట్టి తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే కరీంనగర్ హన్మకొండ ప్రధాన రహదారి సమీపంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబాల క్రాసు రోడ్డు సమీపంలోని ఎర్రగట్టు గుట్ట పై వెలసిన శ్రీ ఎరగట్టు వెంకటేశ్వర స్వామి జాతర ప్రతి సంవత్సరం మార్చి నెలలో హోళీ ఫాల్గుణ పౌర్ణమి రోజున ప్రారంభమై ఐదు రోజుల పాటు కొనసాగుతుంది. జాతర ఉత్సవ వేడుకల సమయంలో కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. హోళి పర్వదినం నుంచే జాతర ప్రతి యేట హోళీ పర్వదినం రోజు నుంచే ఎర్రగట్టు జాతర కొనసాగుతూ వస్తోంది. హెూళీ రోజున ప్రారంభమై ఐదురోజుల పాటు జాతర ఉత్సవ వేడుకలు జరుగుతాయి. హోళీ పర్వదినం సాయంత్రం హసన్ పర్తి, భీమారం గ్రామాల దేవాలయాల నుంచి శ్రీ అలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిమలతో ఊరేగింపుగా గుట్టకు చేరుకుంటాయి. జాతరలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శ్రీవారి కళ్యాణ మండపంలో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో కళ్యాణాన్ని నిర్వహించడంతో జాతర వేడుకలు ప్రారంభమవుతాయి. హోళీ పర్వదినంతో ప్రారంభమైయె జాతర హసన్ పర్తి రెవెన్యూ శివారులో ఉండగా స్వామివారు జాతర ప్రాంగణం భీమారం రెవెన్యూ శివారులో ఉంది. దీంతో ఇరుగ్రామాల ప్రజలు ఉమ్మడి జాతర వేడుకలను నిర్వహిస్తారు. హోళీ పర్వదినం నుంచి ఐదు రోజుల పాటు జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవ వేడుకలకు హసన్ పర్తి, భీమారం గ్రామాలు దేవాలయా ల్లోని వెంకటేశ్వర స్వామిఅలివేలు మంగమ్మ పద్మావతి సమేత శ్రీనివాసుడి ఉత్సవ మూర్తులను ఎర్రగట్టు గుట్టకు తీసుకు వస్తారు. హసన్ పర్తి నుంచి పెద్ద రథచక్రాల బండి మీద భీమారం నుంచి చిన్న రథ చక్రాల బండి మీద ఉత్సవ మూర్తులను మేళ తాళాలతో ఊరేగింపు, సాయంత్రం ఐదు గంటలకు బయలుదేరి ఎర్రగట్టు గుట్టకు తీసుకు వచ్చే ఆనవాయితీ కొనసాగుతోంది. ఇరు గ్రామాల నుంచి తీసుకొచ్చిన ఉత్సవ మూర్తులను జాతర ప్రాంగణంలోని కళ్యాణ మండపం రాత్రి 11-48 గంటలకు పూర్వ ఫాల్గుణి నక్షత్రయ వృశ్చిక లగ్న పుష్కరాంశ సుముహూర్తము శ్రీ స్వామి వారి కళ్యాణం నిర్వహించడంతో జాతర ఉత్సవాలు ప్రారంభమవుతాయి.

## జాంబవంతుని గుడి

గుట్టపైకి మెట్లు, కళ్యాణ మంటపం, యాగశాల, గోశాల, గిరి ప్రదక్షిణం (సిమెంటు రోడ్డు), కళ్యాన కట్ట, సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ,నవగ్రహాలు, తాగు నీటి వసతి, మరుగుదొడ్లు కలవు.

## జల బుగ్గ


శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేయు భక్తుల సౌకర్యార్థం గుట్టకి ఉత్తరం వైపున ఏర్పాటు చేయబడిన నీటి కొలను జలబుగ్గ నేడు సంస్కృతి విహార్ లో బోటింగ్ కోసం ఈ నీటి కొలను వాడుతున్నారు. జల బుగ్గ లోకి గుట్ట పై నుంచి ఊట నీరు బుగ్గ లాగా రావడం చేత దీనికి జలబుగ్గ అని పేరు వచ్చినది. ఈ జలబుగ్గ నాటి గిరి ప్రదక్షిణం చేసే భక్తుల మంచినీటి సౌకర్యార్ధము ఏర్పాటు చేయబడింది. అంతేకాకుండా హసన్ పర్తి వైపున గల వరంగల్, కరీంనగర్ రహదారి పై వెళ్లే బాట సారుల దాహం తీర్చే కొలనుగా నాడు ప్రసిద్ధి కెక్కింది.

## వెంకటాద్రి కుంట

గుట్టకి ఉత్తరం వైపున ఏర్పాటు చేయబడిన మరొక నీటి వసతి వెంకటాద్రి కుంట ఇది నాటి ఆత్మకూర్ దొరల కాలంలో ఏర్పాటు చేయబడినట్లుగా చెబుతారు. కాకతీయ సావ్ర రాజ్య వీర వనిత రుద్రమదేవి ఈ కుంట నీటిలోనే స్నానం చేసి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేదని ఒక కథ ప్రచారంలో ఉంది.

# పశ్చిమ అభివృద్ధే లక్ష్యంగా పక్కా ప్రణాళికలు

## రూ.9.37 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని





**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో నిట్ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48 వ డివిజన్ లో రూ.50 లక్షల తో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసూర్ పాషా, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కూడా పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రథమ లక్ష్యమని స్పష్టం చేశారు. శంకుస్థాపనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షిస్తున్న నిట్ రహదారి పనులు ప్రారంభం కావడంతో ప్రజల ఆకాంక్ష నెర వేరిందన్నారు. గతంలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం కోసం ఎవరు పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులను సమకూర్చి ప్రత్యేక దృష్టితో సోమవారం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. కాజీపేట దర్గాలో గల గాంధీ నగర్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న స్మశాన వాటిక రోడ్డు కోసం దర్గా పీఠాధిపతి కుసురు పాషా ను ఒప్పించి రోడ్డు ఏర్పాటు స్థలాన్ని కేటాయించడం జరిగిందని తద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం మెరుగు పడుతున్నదని అన్నారు. అన్ని డివిజన్లలో అంతర్గత రోడ్లు, సీసీ డ్రైనేజీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. కాజీపేట దర్గా పరిసర ప్రాంతాలు దీర్ఘకాలంగా అభివృద్ధికి నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు ఆ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దర్గా రైల్వే గేట్ నుంచి కడిపికొండ వరకు రోడ్డు నిర్మాణ పనులకు ఉన్న ఇబ్బందులను తొలగిస్తూ పనులను సుగుమం చేశామన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ ప్రతి సమస్యను గుర్తించి పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ప్రజా అభివృద్ధినే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే మాయ మాటలను నమ్మకుండా, పనిచేసే వారిని గుర్తించి భవిష్యత్తులో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సత్రాజ్ బేగం, మాజీ కార్పొరేటర్ అబూబకర్, సీనియర్ నాయకులు అమర్, కట్ట రఘుపాల్ రెడ్డి, మట్టెడా కుమార్, డివిజన్ అధ్యక్షులు సింగరపు రవి ప్రసాద్, మల్లారెడ్డి తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు ఎమ్మెల్యే, కలెక్టర్‌కు ఆహ్వానం





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ మహానగరంలో ప్రముఖ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పడి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మార్చి 29న (ఆదివారం) ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షులు ఇ.వి శ్రీనివాస్ రావు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజపాయి ని పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. చారిత్రక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల , వరంగల్ లో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులందరూ ఈ మహోత్సవానికి హాజరవుతున్నారని తెలిపారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల నూతన భవన నిర్మాణం కొరకు రూ. 28 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్చి 29న నిర్వహించనున్న ప్లాటినం జూబ్లీ వేడుకలలో భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ లను సంఘం నాయకులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం నేతలు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్ రావు, యం. ప్రకాశ్, యం. భిక్షపతి, యం. శ్రీనివాసులు, యం. మల్లారెడ్డి, జి. సురేందర్, డి. సాయిరాజ్, ఏ. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించండి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, హౌసింగ్ పీడీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, దరఖాస్తుదారుల సమక్షంలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించారు. ప్రజలు సమర్పించిన వినతులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా సమయపాలనతో పని చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొత్తం 163 దరఖాస్తులు అందాయని తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 67, జీడబ్ల్యూఎంసీ కి సంబంధించినవి 38, మిగతా శాఖలకు చెందినవి 58 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చినందున వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరిత పరిష్కారం కల్పించాలని ఆదేశించారు. వృద్ధుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తుల్లో ముఖ్యంగా రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, పోలీస్ శాఖలకు సంబంధించినవి అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డీసీఓ నీరజ, డీబీసీడీఓ పుష్పలత, వివిధ శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీధి విక్రయదారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వై.వి. గణేష్ తో కలసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి స్వనిధి పథకం జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో జీవనోపాధి సాగిస్తున్న వీధి విక్రయదారులకు ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో అమలు చేస్తున్న ఈ పథకం కింద లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.10,000, రెండవ విడతగా రూ.20,000, మూడవ విడతగా రూ.50,000 రుణాలు మంజూరు నేపథ్యంలో మున్సిపాలిటీ వారీగా రుణాల పంపిణీ, తిరిగి చెల్లింపుల పురోగతి, కొత్త అర్హుల గుర్తింపు, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహం తదితర అంశాలపై జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. వీధి విక్రయదారుల ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం మరింత ఉపయోగకరంగా మారేలా అన్ని మున్సిపాలిటీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రుణాల పంపిణీతో పాటు సకాలంలో తిరిగి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన ప్రతి వీధి విక్రయదారునికి పథకం లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు, జిల్లా లీడ్ బ్యాంకు ప్రతినిధి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

- బయోమెట్రిక్ విధానాన్ని తప్పక అనుసరించాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లాలోని సూపరిండెండెంట్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో సంభవిస్తున్న వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, డాక్టర్ అందరు కూడా సమయపాలన పాటించి ప్రజలకు అందించవలసిన సేవలపై నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించినారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఏరియా హాస్పిటల్స్ వర్ధన్నపేట, జిజిహెచ్ నర్సంపేట, సికేఎం ,ఎంజీఎం, రీజనల్ హాస్పిటల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లలో ఎలాంటి డెవలప్మెంట్ ఆక్టివిటీస్ పెండింగ్ లో ఉన్న వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా మెడికల్ ఇన్స్టిట్యూట్లో కావలసిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ , నియామకాల కొరకు ప్రతిపాదనలు పంపాలని తెలిపినారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు, సూపరింటెండెంట్ స్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి, డాక్టర్ భరత్ కుమార్, డాక్టర్ కిషన్ ,డాక్టర్ లక్ష్మీదేవి, ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ అశ్విని కుమార్, మొదలగు వారు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం 40 వ డివిజన్ పరిధిలో నూతనంగా వెలుస్తున్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి తాను చొరవ చూపుతానని హనుమకొండ జిల్లా కలెక్టర్ జిడబ్ల్యుఎంసి ఇన్చార్జి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ సోమవారం 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో చాహత్ బాజ్ పాయి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి వినతిపత్రం ఇచ్చారు. ముకుంద జగదాంబ కాలనీల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుండి మంకీ ఫుడ్ కోర్ట్ మీదుగా బైపాస్ రోడ్డు వరకు వందలాది వాహనాలు బస్సులు వెళుతున్నాయని రోడ్డు ఎగుడు దిగుడుగా కంకర తేలి ఉండటం వలన ప్రజలు ఇబ్బంది పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ముకుంద లేఔట్ లో ఉన్న పార్కును అభివృద్ధి పరచాలని ముకుంద నుండి అవంత హోటల్ వెళ్ళు 60 ఫీట్ల రహదారిని అమలు పరచాలని మంకీ ఫుడ్ కోర్టు వద్ద ఆగిపోయిన డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని ముకుంద కాలనీకి ఆనుకొని ఉన్న చెట్లు చెత్త చెదారాన్ని తొలగించాలని జిల్లా కలెక్టర్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కు కార్పొరేటర్ మరుపల్ల రవి వివరించారు. చాహత్ బా జ్పాయ్ స్పందిస్తూ వినతి పత్రంలో పేర్కొనబడిన పనుల విషయాలను పరిశీలించి వెంటనే తగిన సమాచారం ఇవ్వాలని మహానగర పాలక సంస్థ ఈ ఈ సంతోష్ ను ఆదేశించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో జగదాంబ కాలనీ అధ్యక్షులు చుంచు పాపయ్య ముకుంద కాలనీ అధ్యక్షులు భూక్య వినయ్ ముత్తినేని నవీన్ గజ్జెల అర్జున్ మాసాడి మల్లయ్య ఎడ్ల క్రాంతి కుమార్ వెంకటపతి శివకుమార్ లు ఉన్నారు.



# వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి గిరి ప్రదక్షిణ

**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం గిరిప్రదక్షిణ కార్యక్రమము శ్రీ గోవిందాద్రి సేవాదళ్ ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది స్వామి వారు శేష వాహనం పై నగర పురవీధుల గుండా విహరిస్తూ భక్తులకు అనుగ్రహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ , తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనువుల రత్నాకర్ శర్మ పాల్గొని అనుగ్రహ సంభాషణ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామివారు, స్థానాచార్యులు మరుయోగుల వేణుమాధవ్ స్వామి, ఇతర అర్చక బృందం తో పాటు స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ , స్థానిక పెద్దలు చింతాకుల సునీల్, జారతి శ్రీనివాస్ , తోట పూర్ణచందర్ , సేవాదళ్ ప్రతినిధులు ఆడిక రంజిత్, సాయి తేజ పటేల్ , ధనలక్ష్మి శ్రీదేవి సుజాత, అరుణ పాల్గొన్నారు.



# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



**హన్మకొండ మహా:** వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గత వేసవిలో జరిగిన నీటి వినియోగం, ఎల్ఎండీ నుంచి నీటి అందుబాటు, చలివాగు నుంచి ధర్మసాగర్ పంపు హౌస్‌కు నీటి పంపింగ్, అక్కడి నుంచి జిల్లాకు నీటి సరఫరా వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పరంగా రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్నట్లు అధికారులు వివరించారు. జిల్లాకు నీరు సరఫరా అయ్యే మూడు సెగ్మెంట్ల వివరాలు, రోజువారీ సరఫరా స్థితి తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో తాగునీటి సరఫరా కు సంబంధించిన రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి సకాలంలో చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, ఈఈలు రామాంజనేయులు, రామ్ కుమార్, గాయత్రి, డీఈలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.